# వినియోగహక్కు

E-mail:
viniyogahakku@gmail.com

viniyogahakku
consumers news website
www. viniyogahakku.com



ఎడిటర్–డివి. లక్ష్మీనారాయణ
సెల్ – 9948774542



సెప్టెంబరు 2018 గుంటూరు


## వినియోగదారుల సంఘ ప్రతినిధి పరువు నష్టం కేసులో వ్రాతపూర్వక వాదనలు దాఖలు

వినియోగదరుల సంఘ ప్రతినిధి లక్ష్మీనారాయణపై తప్పుడు ఆరోపణలు చేసిన ఒక నేరగానిపై దాఖలు చేసిన పరువు నష్ఠం క్రిమినల్ కేసులో విచారణ పూర్తికావటంతో ఫిర్యాది తెలుగులో వ్రాతపూర్వక వాదనలు దాఖలు చేసారు. అయితే తీనుకోటానికి నిరాకరించిన న్యాయమూర్తి దానికి ఇంగ్లీషు అనువాదం దాఖలు చేయాల్సిందిగా సూచించటంతో కేసు సెప్టెంబరు 12 తేదీకి వాయిదా పడింది.వివరాలు ఈ విదంగా ఉన్నాయి

ముద్దాయి ఫిర్యాదిపై ఉద్దేశ్యపూర్వకంగా అనేక తప్పు ఆరోవణలతో పిటిషన్లు పెట్టి,కరపత్రం ముద్రించి అందరికి పంపిణిచేసి ఫిర్యాదిని అప్రతిష్ఠపాలుచేసి, మానశిక వేదనకు గురిచేసారు.అందువలన ఈ పరువు నష్ఠం క్రిమినల్ కేసు దాఖలు చేయటమైనదని వివరించారు.

1) సెకండరీ m$ &q̂ Tà >T] +º – ఫిర్యాది దాఖలు చేసిన !7 ఎగ్జిబిట్స్‌లో పి–3 మినహా మిగతా 16 ఎగ్జిబిట్స్ పబ్లిక్ డాక్యుమెంట్లు అయిఉన్నవి.భారత సాక్ష్యాధారాల చట్టం 1872 సెక్షన్ 65 (ఇ) ప్రకారం ధృవీకరించబడిన నకళ్ళు ఒరిజినల్స్‌తో రుజువు చేయాల్సిన అవశరం లేదు.

2) ముద్దాయి చేసిన ఆరోపణలకు సంభంధించి రుజువుల గురించి-ఫిర్యాదికి వ్యతిరేకంగా 5-2-2010 తేదీన 20 ఆరోవణలతోఉన్న ఒక పిటిషన్‌కి అదనంగా మరో 9 ఆరోవణలతో కరపత్రం రూపొందించి ముద్దాయి రెవిన్యూ డివిజనల్ అధికారి వారికి చర్యల నిమిత్తం అందజేసిన వాటి దృవీకరించిన (ఎటెస్టెడ్ ) పిటిషన్ కాపి మరియు కరపత్రం కాపి ఎగ్జిబిట్ పి–1 గా నమోదు చేయబడినది.అది ఒక పబ్లిక్ డాక్యుమెంట్ .దానికి సంభంధించి

ఎ) తాను 5–2–2010 తేదీన రెవిన్యూ డివిజనల్ అధికారి వారికి పిటిషన్ ఇచ్చానని కాని ఆర్‌డిఓ దానిపై విచారణ చేయకుండా దృవీకరించిన నకలు ఫిర్యాదికి ఇచ్చారని ఈ కేసులో ముద్దాయి2–3–2012 తేదీన కోర్టులో దాఖలు చేసిన కౌంటరులోని 6వ పేజి 6వ లైను నుండి 12 లైను వరకు పేర్కొన్నారు. కాబట్టి ఎగ్జిబిట్ పి–1 ముద్దాయి చేసిన ఆరోపణలేనని రుజువు అవుతున్నది.

బి) ఎగ్జిబిట్ పి1లో చేసిన ఆరోవణలు యధాతధంగా ముద్దాయి ఈ కేసులో 2–3–2010 తేదీన దాఖలు చేసిన కౌంటరులో స్పష్టంగా పేర్కొన్నారు/ పునరుధ్ఘాటించారు..

సి) ఎగ్జిబిట్ పి–1 గురించి ఎగ్జిబిట్ పి–17 లో సినంబరు 2352/2011/బి2 లోకాయుక్త


మిగతా 2వ పేజిలో


## గుంటూరులోని 2వ జిల్లా కోర్టులో బెంచి గుమాస్తా లీలలు

గుంటూరులో న్యాయదేవతలు సంచరించే ప్రాంగణంలోగల స్వయంభువుగా భావించే ఎంతో సమర్ధత,నీతి,నిజాయితీ కలిగిఉన్న మహిళా న్యాయమూర్తి (న్యాయదేవత) విధులు నిర్వహిస్తున్న 2వ జిల్లా కోర్టులో బెంచి గుమాస్తాగా పనిచేసి ఇటీవల బదిలీపై వెళ్ళిన ఒక పెద్దమనిషి చేసిన ఒక కక్కుర్తి పని వలన ఒక బాధితుడు కష్ట, నష్టానికి గురయి సమస్య ఎదుర్కోవాల్సి వస్తోంది. వివరాల్లోకి వెళితే...విజయవాడ 3వ మెట్రోపాలిటిన్ మెజిస్ట్రేట్ కోర్టులో తప్పుడు ఆరోపణలతో తప్పు సాక్ష్యం చెప్పినందుకు నేరనిర్ధారణ జరిగి మొదటి నేరం క్రింద విడుదల అయిన ఒక నేరగానిపై మెజిస్ట్రేట్ కోర్టులో తప్పుడు ఆరోపణలు చేసినందుకు పరువు నష్టం క్రిమినల్ కేసు పెండింగులో ఉన్నది.అకేసు విచారణ (ట్రయల్) జరుగుతున్నది.అందులో భాగంగా 26–6–2018 తేదీన ముద్దాయి తరపు న్యాయవాది ఫిర్యాదిని క్రాస్ ఎగ్జామిన్ చేసారు.ఆ సందర్భంగా నకలు దరఖాస్తు (కాపి అప్లికేషన్ ) నంబరు 1211/2018 ద్వారా గుంటూరు జిల్లా కోర్టు కాపి సెక్షన్‌వారు సర్టిఫైడె చేసిన 4 పేజిల అక్టోబరు 1999 నాటి ఒక మాస పత్రికని మెజిస్ట్రేట్ కోర్టులో ఎగ్జిబిట్ బి–7 గా మార్కు చేయించారు.కాగా సదరు 4 పేజీల పత్రిక ఎక్సైజ్ కోర్టులో సిసి.నంబరు 440/2015 కేసులో దాఖలైన జిరాక్స్ కాపి.దానిని ఎగ్జిబిట్‌గా మార్కు చేయలేదు.అయితే ఎగ్జిబిట్‌గా మార్కు కానటువంటి సదరు 4 పేజిల పత్రిక జిరాక్స్ కాపిని సిఏ ,నంబరు 1211/2018 లో 93 పేజీల డాక్యుమెంట్లు 19–3–2018 తేదీన డెలివరి ఇచ్చినట్లు కావి సెక్షన్ రికార్డులో ఉన్నది. ఎక్సైజ్ కోర్టుకి సంభంధించి సిసి,నంబరు 440/2015

1వ పేజి తరువాయి

1-5-2015 తేదీన వెలువరించిన తీర్పులో 2వ పేజి 1వ పేరాలో స్పష్టంగా ఉన్నది.

కనుక పైన తెలిపిన అంశాల ఆధారంగా ముద్దాయి ఆరోపణలు చేసినట్లు రుజువు అవుతున్నది.కనుక ఎగ్జిబిట్ పి1ని జారీచేసిన అధికారితో సాక్ష్యం చెప్పించాల్సిన అవసరం లేదు.

**3) ముద్దాయి చేసిన నిరాధార/ తప్పు ఆరోపణలకు రుజువులు** - ఎగ్జిబిట్ పి-1 కి సంభంధించి పిటిషను మరియు కరపత్రంలో పేర్కొన్న అన్ని ఆరోపణలు నిరాధారాలు/ నిజాలు కావని పబ్లిక్ డాక్యుమెంట్లు అయినటువంటి పి2,పి4,పి6,పి7,పి8,పి9,పి11,పి12,పి16,పి17 ద్వారా రుజువు అవుతున్నాయి.కనుక ముద్దాయి చేసిన తప్పు ఆరోపణలకు ఎవరి మౌఖిక సాక్ష్యం అవసరం లేదు.

**4) ఫిర్యాది పరువు ప్రతిష్ఠలకు సంభంధించి రుజువులు**--ఎగ్జిబిట్ పి-3 కి సంభంధించి ఫిర్యాదికి అందిన అభినందనల లేఖలు, పి-10 కి సంభంధించి ఫిర్యాదికి ప్రభుత్వం నుండి వచ్చిన నగదు బహుమతులు సమాజంలో ఫిర్యాది గౌరవ మర్యాదలు తెలియజేస్తున్నాయి.

**5) ఫిర్యాది పరువు, ప్రతిష్ఠలకు జరిగిన నష్టానికి రుజువులు-**

ఏ) ఎగ్జిబిట్ పి-4 కి సంభంధించి సి.నంబరు 939/2008/ బి1 లోకాయుక్త కేసులో ఫిర్యాదిపై ముద్దాయి చేసిన ఆరోపణలు అన్ని నిరాధారాలుగా/ అభూత కల్పనలుగా లోకాయుక్త జస్టిస్ యస్. ఆనంద రెడ్డి నిర్ధారించి ఫిర్యాదిపై పగతో ముద్దాయి ఫిర్యాదు చేసినట్లు తీర్పులో వ్యాఖ్యానించి కేసు త్రోసిపుచ్చారు. అయినాగాని ఆ కేసులో ప్రతివాదులుగా పేర్కొన్న డిపిఆర్ఓ,జిల్లా కలెక్టరు ,సమాచార పౌర సంభంధ శాఖ కార్యాలయాల అధికారుల ఎదుట విచారణ ఎదుర్కొని ఫిర్యాది అవమానాలకు కష్ట నష్టాలకు గురి అయినారు. పైన తెల్పిన కార్యాలయాలలో అధికారులకు ఫిర్యాది గురించి మంచి అభిప్రాయం ఉంది,కాని ముద్దాయి తప్పు ఆరోపణల కారణంగా ఫిర్యాదిని అధికారులు నిజాయితీలేని వ్యక్తిగా భావించారు.ఫలితంగా ఫిర్యాది అప్రదిష్టపాలయ్యారు.

బి) ఎగ్జిబిట్ పి-5 కి సంభంధించి--ఎగ్జిబిట్ పి-1 మాదిరి అవే ఆరోపణలతో ముద్దాయి పిటిషన్,కరపత్రం జిల్లా సమాచార పౌర సంభంధ శాఖ అధికారికి ఎగ్జిబిట్ పి-5 దాఖలు చేసారు.ఫలితంగా ఫిర్యాదికి మంజూరు అయిన ప్రెస్ అక్రిడిటేషన్ కార్డు నాకు అందజేయకుండా సుమారు 2 నెలలు నిలిపివేసారు.అకారణంగాఫిర్యాది విచారణ ఎదుర్కొన్నారు.ఫలితంగా ఫిర్యాది అప్రదిష్ఠపాలైనారు.

సి) ఎగ్జిబిట్ పి-7 కి సంభంధించి - సి,నంబరు 1357/ 2011 లోకాయుక్త కేసులో ముద్దాయి చేసిన ఆరోపణలన్నీ నిరాధారాలు/ నిజాలు కావని (28-9-2011 తేదీ లోకాయుక్త తీర్పు మరియు అధికారుల కౌంటరులో) నిరూపణ అయ్యింది. అయినాగాని పౌర సరఫరాల శాఖ అధికారుల ఎదుట విచారణ ఎదుర్కొని ఫిర్యాది అవమానాలకు కష్ట నష్టాలకు గురి అయినారు. అధికారులకు ఫిర్యాది గురించి మంచి అభిప్రాయం ఉంది,కాని ముద్దాయి తప్పు ఆరోపణల కారణంగా ఫిర్యాదిని అధికారులు లోకాయుక్త సైతం నిజాయితీలేని వ్యక్తిగా భావించారు. ఫలితంగా ఫిర్యాది అవమానాలపాలై అప్రదిష్ఠపాలైనారు.

డి) ఎగ్జిబిట్ పి-12 కి సంభంధించి--సి.నంబరు 141/ 2011 లోకాయుక్త కేసులో ముద్దాయి చేసిన ఆరోపణలు అన్ని నిరాధారాలుగా నిర్ధారించారు. అయినాగాని అధికారుల ఎదుట విచారణ ఎదుర్కొని ఫిర్యాది అవమానాలకు కష్ట నష్టాలకు గురి అయినారు. అధికారులకు లోకాయుక్తకు సైతం ఫిర్యాది గురించి మంచి అభిప్రాయం ఉంది,కాని ముద్దాయి తప్పు ఆరోపణల కారణంగా ఫిర్యాదిని వారు నిజాయితీలేని వ్యక్తిగా భావించారు. ఫలితంగా ఫిర్యాది అవమానాలపాలైఅప్రదిష్ఠపాలైనారు.

ఇ) ఎగ్జిబిట్ పి-17 కి సంభంధించి--సి.నంబరు 2352 / 2011/2011 లోకాయుక్త కేసులో పౌర సరఫరాల శాఖ,పోలీసు శాఖ,సమాచార,పౌర సంభంధాల శాఖ,పోస్టల్ శాఖ,ఆర్‌టిసి తదితర 5 ప్రభుత్వ శాఖల జిల్లా స్థాయి అధికారులతో విచారణ జరిపించి ముద్దాయి చేసిన ఆరోపణలు అన్ని నిరాధారాలుగా ,తప్పుడు ఆరోపణలుగా నిర్ధారించారు.అంతేకాక ముద్దాయి అధికార అనధికారులపై తప్పుడు పిటిషనలు పెట్టి,బ్లాక్ మెయిల్‌చేసి ,చట్ట విరుద్ధంగా డబ్బు వసూలు చేస్తున్నాడని జిల్లా పోలీసు సూపరింటెండెంటు లోకాయుక్తకి పంపిన ( లోకాయుక్త తీర్పు తేదీ 1-5-2015 లోని 7వ పేజీ 2 వ పేరానుండి 8వ పేజీ 3వ పేరా వరకు ) విచారణ నివేదిక నిర్ధారించింది. అధికారులకు ఫిర్యాది గురించి మంచి అభిప్రాయం ఉంది,కాని ముద్దాయి తప్పు ఆరోపణల కారణంగా ఫిర్యాదిని అధికారులు నిజాయితీలేని వ్యక్తిగా భావించారు. ఫలితంగా ఫిర్యాది అవమానాలకు గురయి ,అప్రదిష్ఠపాలైనారు.

**6) పరువు నష్టానికి సాక్ష్యాలు--**

ఏ) ఎగ్జిబిట్ పి-4 కి సంభంధించి సి.నంబరు 939/2008/ బి1 లోకాయుక్త కేసులో ఫిర్యాదిపై ముద్దాయి చేసిన ఆరోపణలు అన్ని కేవలం పగతో చేసినవని వాటిపై విచారణ జరపటం న్యాయం కాదని 26-2-2009 తేదీన జారీచేసిన తుది ఉత్తర్వులో గౌరవ లోకాయుక్త జస్టిస్ .యస్.ఆనందరెడ్డి పేర్కొన్నారు.కనుక లోకాయుక్త దగ్గర ఫిర్యాది పరువు ప్రతిష్టలకు భంగం కలిగింది. దీనికి సంభంధించి లోకాయుక్త వ్యక్తిగత హాజరు, మౌఖిక సాక్ష్యం అవసరం లేదు.ఎగ్జిబిట్ పి-7 నే సాక్ష్యంగా పరిగణించవచ్చు

.బి) ఎగ్జిబిట్ పి-7 కి సంభంధించి సి.నంబరు 1357/ 2011/బి1 లోకాయుక్త కేసులో ఫిర్యాదిపై ముద్దాయి చేసిన ఆరోపణలు అన్ని నిరాధారాలు/ నిజాలు కావని నిర్ధారించి 28-9-2011 తేదీన గౌరవ లోకాయుక్త జస్టిస్ యస్.ఆనందరెడ్డి కేసు ముగించారు.జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి సైతం 26-9-2011 తేదీ లోకాయుక్తకి పంపిన తమ కౌంటరులో ముద్దాయి చేసిన ఆరోపణలు అన్ని నిజాలు కావని స్పష్టం చేసారు.కనుక లోకాయుక్త మరియు డిఎస్ఓ ఇరువురి దగ్గర ఫిర్యాది పరువు ప్రతిష్టలకు భంగం కలిగింది.వీరి

మిగతా 3వ పేజిలో

2వ పేజి తరువాయి
ఇరువురి వ్యక్తిగత హాజరు ,మౌఖిక సాక్ష్యం అవశరం లేదు.ఎగ్జిబిట్ పి-7 నే సాక్ష్యంగా పరిగణించవచ్చు.

సి) ఎగ్జిబిట్ పి-4 కి సంభంధించి సి.నంబరు 141/2011/ బి1 లోకాయుక్త కేసులో ఫిర్యాదిపై ముద్దాయి చేసిన ఆరోపణలు అన్ని నిరాధారాలు/ నిజాలు కావని నిర్ధారించి 9-8-2011 .తేదీన గౌరవ లోకాయుక్త జస్టిస్ యన్.ఆనందరెడ్డి పేర్కొన్నారు.జిల్లా సమాచార పౌర సంభంధ శాఖ అధికారి సైతం తమ కౌంటరులో ముద్దాయి చేసిన ఆరోపణలు అన్ని నిజాలు కావని స్పష్టం చేసారు.కనుక లోకాయుక్త మరియు డిపిఆర్ఓ ఇరువురి, దగ్గర ఫిర్యాది వరువు ప్రతిష్టలకు భంగం కలిగింది.వీరి ఇరువురి వ్యక్తిగత మౌఖిక సాక్ష్యం అవశరం లేదు.ఎగ్జిబిట్ పి-7 నే సాక్ష్యంగా పరిగణించవచ్చు.

**7) ముద్దాయి చేసిన కొన్ని నిర్ధిష్ట (స్పెసిఫిక్) తప్పు ఆరోపణలువాటికి రుజువులు---**

ఎ) .ఫిర్యాదియొక్క వినియోగదారుల సంఘం కార్యకలాపాలు ఏమి చేయటం లేదని ఎలాంటి రికార్డులు నిర్వహించుటలేదని ముద్దాయి 5-2-2010 తేదీన రెవిన్యూ డివిజనల్ అధికారికి వంపిన పిటిషన్‌లోని 2వ పేజిలో 1వ పేరాలోని...21,22.లైన్లలో పేర్కొన్నారు (ఎగ్జిబిట్ పి-1లో). ఈ ఆరోవణలు నిజం కాదని తప్పు ఆరోపణలని ఎగ్జిబిట్ పి-8 మరియు 9 రుజువు చేస్తున్నాయి.అంతేకాక ఎగ్జిబిట్ పి- 7లోని జిల్లా సరఫరాల అధికారి లోకాయుక్తకి 26-9-2011తేదీన పంపిన కౌంటరులో ముద్దాయి తప్పు ఆరోపణలు చేసినట్లు (2వ పేరాలోని 6,7 లైన్లలో ) నిర్ధారించారు.

బి) ఫిర్యాదియొక్క వినియోగదారుల పత్రికకి సంభంధించి ఎలాంటి రికార్డులు నిర్వహించుట లేదని ,నివేదికలు పంపటం లేదని ముద్దాయి 5-2-2010 తేదీన రెవిన్యూ డివిజనల్ అధికారికి పంపిన పిటిషన్‌లోని 2వ పేజిలో 1వ పేరాలోని...21,22,23. లైన్లలో పేర్కొన్నారు (ఎగ్జిబిట్ పి-1 లో). అందువలన ఎగ్జిబిట్ పి-11 కి సంభంధించి వార్షిక నివేదిక (3వ పేజి 3వపేరాలో 3 లైన్లు,), పోస్టల్ రసీదు (ఒరిజినల్) ముద్దాయి తప్పుడు ఆరోపణ చేసినట్లు రుజువు చేస్తున్నాయి.

సి) ఫిర్యాది వినియోగదారుల సంఘం తరపున ప్రభుత్వ నిధులు తీసుకుని ఒక్క చైతన్య కార్యక్రమం అయినా చేయకుండా నిధులు స్వాహా చేసాడని ముద్దాయి తప్పు ఆరోపణ చేసారు.ఆ మేరకు ముద్దాయి 5-2-2010 తేదీన రెవిన్యూ డివిజనల్ అధికారికి పంపిన పిటిషన్‌లోని 2వ పేజిలో 1వ పేరాలోని 9 లైను నుండి 20వ లైను వరకు పేర్కొన్నారు (పి-1 లో). అందువలన ఫిర్యాది యొక్క సంఘానికి జిల్లా సరఫరాల అధికారి 30-9-2011 చేదీ రాసిన దృవీకరించిన లేఖ. ( ఎగ్జిబిట్ పి-6 మరియు ఎగ్జిబిట్ పి,7లోని జిల్లా సరఫరాల అధికారి లోకాయుక్తకు పంపిన సమాధానం ) ముద్దాయి చేసినతప్పు ఆరోపణగా రుజువు అవుతోంది.

డి) ఫిర్యాది వినియోగదారుల క్లబ్‌ల కార్యక్రమాల నిమిత్తం ప్రభుత్వ నిధులు తీసుకుని ఒక్క చైతన్య కార్యక్రమం అయినా చేయకుండా నిధులు స్వాహా చేసాడని ముద్దాయి తప్పు ఆరోపణ చేసారు.ఆ మేరకు ముద్దాయి 5-2-2010 తేదీన రెవిన్యూ డివిజనల్ అధికారికి వంపిన పిటిషన్‌లోని 2వ పేజిలో 1వ పేరాలోని 12మరియు 13 లైన్లలో పేర్కొన్నారు (పి-1 లో). అందువలన ఫిర్యాది యొక్క సంఘానికి జిల్లా సరఫరాల అధికారి 30-9-2011 చేదీ రాసిన దృవీకరించిన లేఖ. (ఎగ్జిబిట్ పి-6) మరియు ఎగ్జిబిట్ పి-7,16 డాక్యుమెంట్లు ముద్దాయి చేసిన తప్పు ఆరోపణకి రుజువుగా ఉన్నయి.

ఇ) 1) **ఫిర్యాదిని లోకాయుక్త బ్లాక్ లిస్టులో ఉంచారనే తప్పు ఆరోవణ గురించి**--ఫిర్యాదిని లోకాయుక్త సి.నంబరు 543/1996 కేసులో బ్లాక్ లిస్టులో ఉంచారని ముద్దాయి 5-2-2010 తేదీన రెవిన్యూ డివిజనల్ అధికారికి పంపిన పిటిషన్‌తోపాటు జతపరచిన కరపత్రంలోని 2వ పేజిలో 8వ పేరాలో తప్పుడు ఆరోపణ చేసారు. (ఎగ్జిబిట్ పి-1 లోని కరపత్రంలో) వాస్తవానికి ఆ కేసు ( ఎగ్జిబిట్ పి- 13 ) ఫిర్యాదికి అతని సంఘానికి అనుకూలంగా 14-11-1996 తేదీన వెలువరించిన తీర్పు.

2) ఫిర్యాదిని లోకాయుక్త సి.నంబరు 1090/1998 కేసులో బ్లాక్ లిస్టులో ఉంచారని ముద్దాయి 5-2-2010 తేదీన రెవిన్యూ డివిజనల్ అధికారికి పంపిన పిటిషన్‌తోపాటు జతపరచిన కరపత్రంలోని 2వ పేజిలో 8వ పేరాలో తప్పుడు ఆరోపణ చేసారు. (ఎగ్జిబిట్ పి-1 లోని కరపత్రంలో) .వాస్తవానికి ఆ కేసు దాఖలు చేసినది ఫిర్యాది సంఘం సభ్యుడు బి.సాంబశివరావు.ఫిర్యాది కాదు.న్యాయం కోసం సంభంధిత ఫోరాన్ని ఆశ్రయించాల్సిందిగా సూచిస్తూ లోకాయుక్త తీర్పు వెలువరించారు. ఫిర్యాదినిగాని అతని సంఘానికిగాని వ్యతిరేకంగా లోకాయుక్త ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు (ఎగ్జిబిట్ పి-14).

3) ఫిర్యాదిని లోకాయుక్త సి.నంబరు 866/1999 కేసులో బ్లాక్ లిస్టులో ఉంచారని ముద్దాయి 5-2-2010 తేదీన రెవిన్యూ డివిజనల్ అధికారికి పంపిన పిటిషన్‌తోపాటు జతపరచిన కరపత్రంలోని 2వ పేజిలో 8వ పేరాలో తప్పుడు ఆరోపణ చేసారు. (ఎగ్జిబిట్ పి-1 లోని కరపత్రంలో) .వాస్తవానికి ఆ కేసు దాఖలు చేసినది ఫిర్యాది సంఘం సభ్యుడు బి.శ్రీనివాసరావు. ఫిర్యాది కాదు. న్యాయం కోసం సంభంధిత ఫోరాన్ని ఆశ్రయించాల్సిందిగా సూచిస్తూ గౌరవ లోకాయుక్తవారు తీర్పు వెలువరించారు.ఫిర్యాదినిగాని అతని సంఘానికిగాని వ్యతిరేకంగా లోకాయుక్త ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు (ఎగ్జిబిట్ పి-15).

**యఫ్)** ఫిర్యాదిని లోకాయుక్త జైలుశిక్ష విధించారని ముద్దాయి 5-2-2010 తేదీన రెవిన్యూ డివిజనల్ అధికారికి పంపిన పిటిషన్‌లోని 2వ పేజిలో 1వ పేరాలోని.7వ లైనులో మరియు కరపత్రంలోని 2వ పేజిలో 7వ పేరాలో తప్పుడు ఆరోపణ చేసారు. (ఎగ్జిబిట్ పి-1).వాస్తవానికి లోకాయుక్త చట్టంలోని సెక్షన్ 16 ప్రకారం లోకాయుక్త లేక ఉపలోకాయుక్తని ఎవరైనా తప్పు ఆరోవణలతో అవమానపరిస్తే సిఆర్‌పిసి 199 సెక్షన్ క్రింద సెషన్సు కోర్టులో కేసు దాఖలు చేసే అవకాశం మాత్రమే ఉన్నది.శిక్ష విధించే అధికారం లేదు.లోకాయుక్త చట్టంలోని సెక్షన్ 16 కాపి జతచేయబడినది.

మిగతా 4వ పేజిలో

3వ పేజి తరువాయి

8) ఏ) ముద్దాయి నేర

# ఖ çÔ á ` ` ముద్దాయి కేవలం బ్లాక్‌మేయిల్ చేసే ఉద్దేశ్యంతో అధికార, అనధికారంలపై తప్పుడు.,నిరాధార,అన్యాయమైన పిటిషన్‌లు దాఖలు చేస్తున్నారని క్వాజి జుడిషియరీ అధికారి అయిన ఉప-లోకాయుక్త యం.రామకృష్ణ ముద్దాయి దాఖలు చేసిన సి.నంబరు 1155/2002/బి2 కేసులో నిర్ధారించి పిటిషన్ రద్దు చేసారు.ఆ మేరకు ఎగ్జిబిట్ పి-4 ( మొదటి పేజిలోని 2వ పేరా) రుజువు చేస్తోంది.

బి) ముద్దాయి 2003 సం॥లో తప్పుడు సాక్ష్యం చెప్పారని సిసి.నంబరు 4/2005 కేసులో విజయవాడలోని ఏసిబి కోర్టు17-7-2009 తేదీన నిర్ధారించారు..అతనిపై ఐపిసి 193 సెక్షన్ క్రింద కేసు నమోదు చేసారు. సదరు కేసు సిసి,నంబరు 979/2009 గా నమోదు చేసుకుని విజయవాడలోని 3 వ ప్రధాన మెట్రోపాలిటిన్ మెజిస్ట్రేట్ కోర్టువారు ముద్దా.యి తప్పుడు సాక్ష్యం చెప్పినట్లు 21-11-2012 తేదీన నిర్ధారించారు. ఆ తీర్పుపై ముద్దాయి పై కోర్టుకు అప్పీలు చేయలేదు. .ముద్దాయి నేరం అంగీకరించి క్షమార్పణ కోరటంతో మొదటి నేరంగా పరిగణించి పిఓ చట్టం క్రింద విడుదల చేసి, రెండు సంవత్సరాలు పిఓ వారి పర్యవేక్షణలో ఉండాలని ఆదేశించారు ఆ మేరకు ఎగ్జిబిట్‌గా మార్కుకాని పై పబ్లిక్ డాక్యుమెంట్లు రుజువు చేస్తున్నాయి.

సి) ముద్దాయి అధికార ,అనధికారులపై తప్పుడు, నిరాధార ఆరోపణలుచేసి బ్లాక్ మెయిల్ చేస్తున్నాడని తద్వారా చట్ట విరుద్ధంగా డబ్బు వసూలు చేస్తున్నాడని అర్బన్ జిల్లా పోలీసు సూపరిన్టెంట్ జిల్లా కలెక్టరు ద్వారా ఉప-లోకాయుక్తకి విచారణ నివేదిక పంపారు.యన్‌పి విచారణా నివేదికని ఉప-లోకాయుక్త ఆమోదించి ముద్దాయి లిటికెంటని వ్యాఖ్యానించి ముద్దాయి ఫిర్యాదిపై దాఖలు చేసిన సి.నంబరు 2352/2011/బి2. ఫిర్యాదు ముగించారు. అయినాగాని ఉప-లోకాయుక్త తీర్పురై / ఉత్తర్వుపై అప్పిలెంట్ హైకోర్టులో న్యాయపోరాటం చేయలేదు. అంగీకరించారు. ఆమేరకు ఎగ్జిబిట్ 17 లో (పేజీ 7వ పేజి 2పేరా నుండి 8పేజి 3వ పేరా వరకు ) రుజువు చేస్తోంది

డి) ముద్దాయిపై 4వ మెజిస్ట్రేట్ కోర్టులో సిసి.నంబరు-78/ 2014 మరియు 243/2014 గల రెండు పోలీసు కేసులు ఇంగా పెండింగులో ఉన్నాయి

9) తప్పు ఆరోపణలకు ముద్దాయి వ్యక్తిగతంగా భాద్యుడు--ఎగ్జిబిట్ పి-1 లోని ఆర్‌డిఓకి రాసిన పిటిషన్ ముద్దాయి సంఘం అధ్యక్షుని హోదాలో రాసారు.పిటిషన్‌తో జతచేసిన కరపత్రం వ్యక్తిగతంగా సోషల్ వర్కర్‌గా రాసారు.ఎగ్జిబిట్ పి-2,4,7,12,17 వ్యక్తిగతంగా రాసారు.ఎగ్జిబిట్ పి-1 సంఘం అధ్యక్షుని హోదాలో రాసినాగాని సంఘంలోని ఇతరులకు ఎలాంటి సంభంధం లేదు.సంఘం యొక్క ఉమ్మడి నిర్ణయంగా ముద్దాయి ఎలాంటి రుజువులు దాఖలు చేయలదు.కాబట్టి ఈ కేసులో ముద్దాయి వ్యక్తిగతంగా భాద్యుడు.

10) నేర నిరూపణ భాద్యతల గురించి-పరువు నష్టం క్రిమినల్ కేసులో నేర న్రూపణ చేయాల్సిన భాద్యత సహజంగా ఫిర్యాదుదారునికి ఉంటుంది.. కాని ఈ కేసులో అనేక డాక్యుమెంట్లు ఎగ్జిబిట్స్‌గా దాఖలుచేసి నేరం చేయలేదని నిరూపించునే భాద్యత ముద్దాయి స్వీకరించారు.ఆ ప్రకారం...

1) జైలు శిక్ష గురించి- ఫిర్యాదిని లోకాయుక్త జైలుశిక్ష విధించారని ముద్దాయి ఫిర్యాదిని క్రాస్ ఎగ్జామిన్‌లో ప్రశ్నించి ఎగ్జిబిట్ డి-3 దాఖలు చేసారు.కాని అది కేవలం నోటీసు మాత్రమే. శిక్ష విధించినట్లుగాని, శిక్ష అమలు జరిగినట్లు గాని ముద్దాయి ఎలాంటి సాక్ష్యాధారాలు దాఖలు చేయలేదు.కాబట్టి ఆరోపణ రుజువు కాలేదు.కాబట్టి తప్పు ఆరోపణగా నిర్ధారణ అయ్యింది.

2) పత్రిక ఆడిట్ గురించి--పత్రిక ఆడిట్ చేయించుట లేదని తన ఆరోపణకు మద్దతుగా ముద్దాయి ఎలాంటి రుజువులు దాఖలు చేయలేదు.

3) కోర్టు ధిక్కార కేసుల గురించి- వినియోగదారుల జిల్లా ఫోరంవారు,స్టేట్ కమీషన్‌వారు ఫిర్యాదిపై కోర్టు ధిక్కార చర్యలు తీసుకున్నారని ఆరోపణకి సంభంధించి ముద్దాయి దాఖలు చేసిన ఎగ్జిబిట్ డి-7 కేవలం ఆరోపణ మాత్రమే, దానిపై హైకోర్టులో కోర్టు ధిక్కార కేసు దాఖలు చేసినట్లుగాని హైకోర్టు విచారణ జరిపినట్లుగాని ముద్దాయి ఎలాంటి సాక్ష్యాధారాలు దాఖలు చేయలేదు.ఉన్నత న్యాయస్థానం తీర్పు ప్రకారం వినియోగదారుల చట్టం క్రింద ఏర్పడిన ఫోరాలు, కమీషన్‌లకు కోర్టు ధిక్కార చట్టం వర్తించదు.ఎగ్జిబిట్ డి-7 సైతం ఎగ్జిబిట్‌గా మార్కుకాని జిరాక్స్ కాపిని చట్ట విరుద్ధంగా ముద్దాయి సర్టిఫై చేయించి దాఖలు చేసారు. స్టేట్ కమీషన్ ప్రెసిడెంటు పర్వతరావు అధికార దుర్వినియోగానికి వ్యతిరేకంగా వినియోగదారుల చట్టవరమైన ఆందోళనల ఫలితంగా విచారణలు ఎదుర్కోలేక స్టేట్ కమీషన్ ప్రెసిడెంటు పర్వతరావు తన పదవికి రాజినామా చేసి ఇంటిదారి పట్టారు.ఈ వాస్తవాలను తొక్కిపెట్టి ముద్దాయి ఫిర్యాదిపై నింద మోపారు.

4) విద్యార్హత గురించి-జర్నలిజంలో డిప్లమోగాని ,సాధారణ విద్యలో డిగ్రీగాని లేదని అర్హత లేకుండా ఫిర్యాది పత్రిక ఎడిటర్‌గా ఉన్నారని ఎగ్జిబిట్ పి1 లో ముద్దాయి ఆరోపించారు.అర్హతల గురించి క్రాస్ ఎగ్జామిన్‌లో ప్రశ్నించారు . నిభంధనల ప్రకారం ఒక పత్రికకు ఎడిటర్‌గా ఉండటానికి విద్య,వయసు , కులముతో పనిలేదు.ఆ వివరాలు డిక్లరేషన్‌లోగాని,ఆర్‌యంఎన్‌ఐ సర్టిఫికేట్‌లోగాని ఉండవు.ఆ మేరకు ఎగ్జిబిట్ డి-3,4 రుజువు చేస్తున్నాయి.

5 ) డిక్లరేషన్ రద్దు గురించి- పత్రిక ఉచితంగా పంపిణి చేస్తున్నారని ప్రధాన ఆరోపణ.ఉచిత పంపిణి నిభంధనలకు విరుద్ధమని ముద్దాయి ఫిర్యాదు చేయటం అధికారులు డిక్లరేషన్ రద్దు చేయటం ( ఎగ్జిబిట్ డి-10 ) వారిలో కొరవడిన నిజాయితికి నిదర్శనం.

6) వినియోగదారుల ఫోరం ఫిర్యాదిని విమర్శించుట గురించి--వినియోగదారుల ఫోరం అధ్యక్షులు ఆంజనేయులు ఫిర్యాదిని విమర్శించినట్లు ఎగ్జిబిట్-డి-11 ముద్దాయి దాఖలు చేసారు.సదరు ఫోరం

3వ పేజి తరువాయి

అధ్యక్షునిపై అనేక ఆరోపణలు ఉన్నాయి.వాటిపై అనేక విచారణలు జరిగాయి. నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వంనుండి తీసుకున్న 31 వేల రూపాయలు వినియోగదారులు చేసిన చట్టపరమైన ఆందోళన కారణంగా 12 సంవత్సరాల తర్వాత 2012 లో ఫోరం ప్రెసిడెంట్ ఆంజనేయులు నుండి రికవరి చేసారు. (స్టేట్ కమీషన్ రిజిస్ట్రార్ వారి లేఖ తేదీ 13-7-2012 .కాపిలు జతచేయబడినవి). అలాంటి ఆంజనేయులుగారు చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం లేనివి. అయినాగాని ఫోరంలో వీగిపోయిన ఆ వివాదం లోకాయుక్తలో సఫలీకృతమైంది. సినంబరు 875/ 2000/బి-2 కలిగిన ఆ కేసు లో వినియోగదారులకు ఆర్థికపరంగా ఎంతో మేలు జరిగింది.

7) తనపై ఫిర్యాది, క్రిమినల్ వెంకటయ్యఅనే హెడ్డింగుతో (శీర్షిక) తప్పు వార్తలు రాసారని ముద్దాయి దాఖలు చేసిన పరువు నష్టం క్రిమినల్ కేసు ఎక్సైజ్ కోర్టులో సిసి,నంబరు 440/ 2015 కేసు 26-8-2016 తేదీన కొట్టివేసారు. ముద్దాయిపై విజయవాడలోని మెజిస్ట్రేట్ కోర్టులో సిసి.నంబరు 979/2009 కేసులో నేర నిర్ధారణ జరిగిందని,మొదటి నేరం క్రింద పిఓ చట్టం క్రింద విడుదల చేసారని అంతేకాక ముద్దాయి పరువు ప్రతిష్ఠలు కలిగిఉన్నవాడనిగాని అతనిపై తప్పు వార్తలు ప్రచురించినట్లుగాని రుజువు కాలేదని కనుక ముద్దాయిని నేరస్తుడని సంభోధించినాగాని తప్పు లేదని నిర్ధారించారు. తీర్పు కాపి జతచేయబడినది.

కనుక,తప్పు ఆరోపణలుచేసి ఫిర్యాదిని మానసిక వేదనకి గురిచేసి, అప్రదిష్టపాలు చేసినందుకు ముద్దాయిని శిక్షించి న్యాయం చేకూర్చవలసినదిగా విన్నవించుకున్నారు.

---

# బెంచి గుమాస్తా....

1వ పేజి తరువాయి

కేసు వీగిపోయి 2వ జిల్లా కోర్టుకి చేరింది. సదరు కోర్టు బెంచి గుమాస్తా మొత్తం 93 డాక్యుమెంట్లతోపాటు ఉద్దేశ్యపూర్వకంగా ఎగ్జిబిట్‌కాని 4 పేజిల పత్రిక మిగతా 5వ పేజిలో జిరాక్స్ కాపిలను సైతం పుటప్‌చేసారు.కాపి సెక్షన్ సిబ్బంది సైతం కనీస పరిశీలన చేయకుండా జిరాక్స్ కాపిలను సర్టిపై చేసారు. ఆ డాక్యుమెంటుపై ఎగ్జిబిట్‌గా మార్కు అయినట్లు ఎలాంటి వివరాలు లేవు.మార్కు అయితే వివరాల ఉంటాయి.సదరు బోగస్ డాక్యుమెంటు ఎగ్జిబిట్‌గా మార్కు చేసేటపుడే ఫిర్యాది బాధిత ఫిర్యాది అభ్యంతరం వ్యక్తపరిచారు.కాని ముద్దాయి అది చట్టపరంగా సరిఅయినదేనని ఎడాపెడా వాదించారు.దాంతో బాధిత ఫిర్యాది జిల్లా న్యాయమూర్తికి ఫిర్యాదు చేసారు. దానిపై విచారణ జరిపిన జిల్లా కోర్టు కార్యాలయ పరిపాలనాధికారులు న్యాయపరమైన ఉపశమనం పొందాల్సిందిగా వ్రాతపూర్వకంగా ఫిర్యాదికి సూచించారు. అంటే దానర్థం బెంచి గుమాస్తా నిర్వాకంపై చర్యలు ఏమిలేవు. సిబ్బందిపై చర్యలు తీసుకోకపోతే పోయారు. కనీసం ఎగ్జిబిట్‌గా మార్కుకానటువంటి సదరు జిరాక్స్ డాక్యుమెంటు నిభంధనలకి విరుద్ధంగా సర్టిఫైచేసింది నిజమా కాదా అనేది సైతం తెలియజేయకుండా న్యాయ స్థానాన్ని ఆశ్రయించమన్నారు. నిభంధనలకు విరుద్ధంగా సర్టిఫై చేసినట్లు నిర్ధారిస్తే న్యాయపరమైన ప్రక్రియ ప్రారంభించటానికి మార్గం సుగమమవుతుంది.ఏది ఏమైనా బెంచి గుమాస్తా నిర్వాకం కారణంగా బాధితుడు పెద్ద మొత్తం ఖర్చుచేసి సుదీర్ఘకాలం న్యాయపోరాటం చేయాలి.దాంతో మెయిన్ కేసు మూలనపడుతుంది.

కాగా,93 పేజిలలో ఒక నాలుగు పేజిలు పొరపాటున పుటప్ చేసిఉండవచ్చు. అనేది ఒక కోణం .ఆ కోణంలో ఆలోచిస్తే అది కొంత వరకే సమంజసంగా ఉంటుంది.న్యాయశాఖలో సిబ్బంది అవినీతి బారినపడినవారు నూటికి ఒక్కరు సైతం ఫిర్యాదు చేయరు.ఫిర్యాదు వచ్చే ఆ ఒక్క కేసులో సైతం సనిభారం అని పొరపాటు జరిగిఉండవచ్చని ఉదాశీనంగా వ్యవహరిస్తే అవినీతి విజ్రుంభించి న్యాయవ్యవస్థకు ఎనలేని కీడు చేస్తుంది..ఇక ఈ కేసులో బెంచి గుమాస్తా పొరపాటున జిరాక్స్ కాపిలు పుటప్ చేసారంటానికి ఎలాంటి ఆధారాలు లేవు.పైగా వంకర ఆలోచనల చేయివాటం కలిగిన వ్యక్తి అనటానికి రుజువు సైతం ఉంది. లోగడ 6 పేజిల సర్టిఫైడె కాపిల కొరకు 8421/ 15-3-2017నంబరుగల నకలు దరఖాస్తు చేయగా దరఖాస్తుదారు తను లంచం ఇచ్చుకోలేనని ఎంతగానో ప్రాధేయపడగా అయ్యగారు ఎట్టకేలకు నాలుగు పేజిలు మాత్రమే పంపి( పుటప్‌చేసి) ముఖ్యమైన రెండు పేజిలు తొక్కి పట్టారు.రెండు పేజిలు ఉన్న ఒక నివేదిక దానికి సంభంధించి కవరింగు లేఖ సర్టిఫైడ్ కాపి కోరగా కవరింగు లేఖ ఒక్కటే పుటప్‌చేసి రెండు పేజిల నివేదిక తిరస్కరించారు.దాంతో దరఖాస్తుదారునిక కవరింగు లేఖ ఒక్కటి వృధా అయింది.ఎక్కువ సంఖ్యలో పేజిలుఉండటంతో గుమాస్తా పొరపాటున జిరాక్స్ కాపి పుటప్ చేసారనుకుంటే మరి 6 పేజిల డాక్యుమెంట్లలో రెండు కాగితాలు వదిలేసి నాలుగే పుటప్ చేయటంలో అయ్యవారి నిజాయితీ ఏమిటో అర్థం చేసుకోవచ్చు..న్యాయ దేవత నడయాడే పవిత్ర ప్రదేశంలో ( కోర్టు ప్రాంగణంలో) అవినీతి కర్కోటకులు తిష్టవేసి న్యాయ వ్యవస్థని గాయాలపాలు చేస్తుంటే నిలువరించే భాధ్యత మన అందరిపై ఉంటుంది.ఎందుకంటే న్యాయదేవత మనఅందరికి తల్లివంటిది. మనతల్లి గౌరవ మర్యాదలకి భంగం కలిగిస్తే ఊరుకుంటామా? నిలువరించాల్సిన భాధ్యత మనపై ఉండదా?.

కాగా, జిరాక్స్ కాపిని సర్టిఫై చేయించిన విషయంలో రుజువు చేసే నిమిత్తం బాధితుడు అదే డాక్యుమెంట్ సర్టిఫైడ్ కాపి ఇవ్వాల్సిందిగా నంబరు 10108 /9-7-2018 గల నకలు దరఖాస్తు చేసారు.ఇక దానిని పుటప్ చేయటమా లేక తిరస్కరించటమా అనేది ప్రస్తుత బెంచి గుమాస్తా నిర్ణయంపై ఆధారపడి ఉంది.అయితే పుటప్‌చేస్తే పాత బెంచి గుమాస్తా చేసిన తప్పిదం పునరావృతం అవుతుంది.పోనీ అది జిరాక్స్ కాపి కాబట్టి ఇవ్వటానికి వీలులేదని సిఏ తిరస్కరించవచ్చు. అపుడు పాత బెంచిగుమాస్తా చేసిన తప్పుని నిర్ధారించినట్లు అవుతుంది .అందువలన పెండింగులో ఉంచి రోజుల తరబడి దరఖాస్తుదారుని తిప్పుకుంటున్నారు. పుటప్ చేసారో లేక రిటర్ను చేసారో ఏ సంగతి చెప్పకుండా కాపి సెక్షన్‌లో అడగమని బెంచి గుమాస్తా వినుక్కుంటున్నారు. కాపిసెక్షనకి సిఏ చేరలేదు. చట్టానికి విలువ లేదు అంతా ఇస్టారాజ్యంగా ఉంది. ఏదిఏమైనా అవినీతి గెలిచింది. న్యాయం ఓడిపోయింది.